తెలుగు సారస్వత సాంస్కృతిక సంఘము
Telugu Literary And Cultural Association

# పాత బంగారం

In this series, we would like to bring you golden oldies from early issues of Telugu Velugu, the news journal of the Telugu Literary and Cultural Association. We are indebted to Nehru Cherukupalli garu, who has lovingly preserved these old issues and made them available for republication. Publishing these in this electronic form will, we hope, allow a new generation of Telugu lovers to enjoy these classics.

This page uses Unicode. If your computer does not display Telugu script, please read and enjoy the pdf version. If you would like to set your computer up to display Telugu Unicode, please see help here

## నవాంబరం

## Dasarathi

*(Published October 16.1979)*

నవంబరు ఒకటి నాటి నవాంబరం
చివురించే తెలుగువెలుగు శుభంకరం;

కురుస్తున్నది సౌరబింబం వెలుగు జల్లు

విరుస్తున్నది ప్రగతి కుసుమం రేబవళ్ళు

మంచును పంచినట్లు ఈ హేమంతకన్య

మంచిని కూడా పంచితే మహాధన్య

హిమావగుంఠనం తొలగించుకొని ఉష

సమీపిస్తున్నది - తేజ:కూలంకష!

నేను - చలికాలం గొంగళిలేనివాడివైపు

నేను - వానకాలం లోగిలిలేనివాడివైపు

నేను - ఏకాలం అంబలిలేనివాడినేస్తాన్ని

నేను - ప్రతికాలం ఏమీలేనివాడి సమస్తాన్ని.

తిరుగుతున్న మహాకాలచక్రం క్రిందపడి
ఒరిగిపోతున్నవారి గుండెల సవ్వడి
నాకలం వింటున్నది, వ్రాసుకొంటున్నది
భవిష్యత్తుకోసం భద్రంగా దాచుకొంటున్నది

తప్పదారిలో వెళ్ళేరథాన్ని ఆపుతాను
ఒప్పదారిలో వచ్చేలా తిప్పుతాను
నిప్పుకోసం వెతుక్కుంటున్న చలిమనిషిపైన
గుప్పెడువేడి కవితలు గుప్పుతాను హేమంతాన

Post your comments on this article